కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 15, జూన్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## ఫిట్‌నెస్ లేని స్కూలు బస్సులపై ఆర్టీఓ కొరడా...




5 లో

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యండి...

- కలెక్టర్ విపీ గౌతమ్



**ఖమ్మం బ్యూరో, జూన్ 14, కెరటం న్యూస్:** జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో చేపట్టిన రైల్వే, జాతీయ రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ పురోగతిపై అధికారులతో, కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టులకు సంబంధించి, వాస్తవ అవసరం మేరకు భూసేకరణ చేపట్టాలన్నారు. మూడో రైల్వే లైన్ కు సంబంధించి, జిల్లాలో 59.17 హెక్టార్ల భూసేకరణ జరపాల్సివుండగా, 54.28 హెక్టార్లకు అవార్డ్ పాస్ చేసి, భూమిని స్వాధీనం చేసుకొని, రైల్వే లకు అప్పగించినట్లు తెలిపారు. మిగులు 4.11 హెక్టార్లకు గాను చర్యలు వేగవంతం చేసి, మూడో లైన్ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డోర్నకల్ జంక్షన్, మిగతా 2లో..

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..




### జడ్పీ సమావేశంలో మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, జూన్ 14, కెరటం న్యూస్ :** ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి చేయూత నందిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సాదారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య శాఖకు చెందిన అంశాల ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మిగతా 2లో..

## సామాన్యులకు అందుబాటులో ధరణి పోర్టల్

- రెవెన్యూ ప్రక్షాళనకు చర్యలు
- గత ప్రభుత్వం తెచ్చిన ధరణితో లక్షలాది కుటుంబాలు ఛిన్నాభిన్నం - రెవెన్యూ మంత్రి పొంగులేటి
- మంత్రి పొంగులేటితో సమావేశమైన ధరణి కమిటీ



3 లో



## టీయూడబ్ల్యూయుజె (ఐజేయూ) రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు..

4 లో

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

(మొదటిపేజీ తరువాయి..)



గతంలో ఎన్నడూ లేని విధంగా అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పంట నష్టం అందించేందుకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. రైతులు ప్రకృతి కనుగుణంగా, వాతావరణ పరిస్థితుల మేరకు సాగు చేయాలన్నారు.ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. విత్తన కంపెనీలను ప్రతి నెల సమావేశ పరిచి తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అవసరమైన విత్తనాలను అందించే విధంగా సమాయత్తం చేయడం జరిగిందన్నారు. రైతులు ఆథరైజ్డ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. దళారులను ఆశ్రయించి నకిలీ విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. విత్తనాల విషయంలో రాజిపడి మోసపోవద్దన్నారు. రైతు భరోసా కార్యక్రమానికి సంబంధించి రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందన్నారు. రైతులకు 7 వేల 5 వందల కోట్లు రైతుబంధు క్రింద అందించడం జరిగిందన్నారు. ఇతర దేశాల వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై ఎక్కువ దిగుబడి అందించే విత్తనాలను అందించే విధంగా కోరడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం నుండే గోదావరి జలాలను పారించేందుకు నిర్దిష్టమైన సమయంలో జూలూరుపాడు, పాలేరు, యాతాలకుంట వద్ద టన్నెల్స్ పూర్తి చేసి సత్తుపల్లి ప్రాంతానికి, అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు, టన్నెల్స్ అవసరం లేని ప్రాంతాల్కెన వైరా, లంకాసాగర్ లకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు శక్తివంచన లేకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించామన్నారు. ప్రయివేటు కార్పోరేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులను నియమించేందుకు డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ, రైతుల డిమాండ్ మేర విత్తనాలు అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ. ఎస్. వినోద్, జడ్పీటిసిలు, ఎం.పి.పి.లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో విద్యుత్ శాఖకు భారీ నష్టం





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** గత రెండు రోజులు క్రితం కురిసిన భారీ వర్షంతో కూడిన ఈదురు గాలులకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను,విద్యుత్ తీగలను రెండు రోజుల నుండి ముమ్మరంగా కొనసాగించి పట్టణంలోని అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేసినట్లు విద్యుత్ శాఖ మధిర పట్టణ ఏఈ ఎస్. అనిల్ కుమార్ వర్గాలు తెలియజేస్తున్నారు. విద్యుత్ శాఖకు అపారంగా నష్టం వాటిల్లిన ప్రాంతాలను, విద్యుత్ సరఫరా అందజేసే చర్యలు చేపట్టుటకు వరంగల్ నుండి చీఫ్ జనరల్ మేనేజర్ కిషన్, ఖమ్మం సర్కిల్ ఎస్సీ సురేందర్, వైరా డి ఈ శ్రీ కృష్ణ పర్యవేక్షణ చేస్తున్నట్లు మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం అనురాధ తెలియజేశారు.

## పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం







**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్‌లో ఆదరణ సేవ ఫౌండేషన్‌లో ప్రజావేదిక తెలుగు దినపత్రిక విలేఖరి దోర్నాల సంతోష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకు రాలు నిస్సి హరిణ భోజనం అందజేసిన సంతోష్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు సంతోష్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యండి...

(మొదటిపేజీ తరువాయి..)



భద్రాచలం రోడ్ జంక్షన్ ల మధ్య రైల్వే డబ్లింగ్ లెన్ ప్రాజెక్టుకు సంబంధించి సింగరేణి మండలం కమలాపురం, పోచారం, సింగరేణి, కారేపల్లి, కోమట్లగూడెం, రేలకాయలపల్లి గ్రామాల్లో 57.045 ఎకరాల భూసేకరణ కు గాను జెఎంఎస్ సర్వే ప్రక్రియ చేపట్టి, పిఎన్ పబ్లిష్ చేయాలన్నారు. రఘునాథపాలెం మండలం పాపటపల్లి, చింతకాని మండలం బస్వాపురం, నాగులవంచ, పాతర్లపాడు, ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి, రైల్వేలకు అప్పగించాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-1 కొరకు జిల్లాలో 548.08 ఎకరాల భూసేకరణ కు గాను, 507.2925 ఎకరాలకు అవార్డ్ పాస్ కాగా, రూ. 144.84 కోట్లు భూమి కోల్పోయిన రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఆయన అన్నారు. ఇంకనూ 40.1875 ఎకరాలకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇదే ప్రాజెక్ట్ ప్యాకేజి-2 క్రింద 424.19 ఎకరాల భూసేకరణ అవసరం కాగా, 407.0450 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటివరకు రూ. 98.34 కోట్లు పరిహారం చెల్లించినట్లు, ఇంకనూ 17.1450 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ప్యాకేజి-3 క్రింద 383.3325 ఎకరాల భూసేకరణకు గాను 371.1200 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రైతుల ఖాతాలలో రూ. 88.94 కోట్ల పరిహారం జమచేశామన్నారు. మిగులు 12.2125 ఎకరాల భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (పాలేరు లింక్ కెనాల్) క్రింద ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల్లో 1717.34 ఎకరాల భూసేకరణ కుగాను, 1569.39 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, ఇప్పటి వరకు భూ పరిహారం క్రింద రూ. 93.39 కోట్లు, నిర్మాణాల పరిహారం క్రింద రూ. 7.30 కోట్లు విడుదల అయినట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ (సత్తుపల్లి ట్రంక్ కెనాల్) క్రింద 330.15 ఎకరాల భూసేకరణ కు గాను 325.30 ఎకరాలకు అవార్డ్ పాస్ చేసి, రూ. 19.59 కోట్లు పరిహారం క్రింద ఇప్పటికి విడుదల చేసినట్లు ఆయన అన్నారు. ఏన్కూరు వద్ద 18 ఎల్ కెనాల్, బుగ్గవాగు ప్రాజెక్ట్ ల భూసేకరణ వేగవంతం చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ కొరకు 190.16 ఎకరాల భూసేకరణ ప్రక్రియ క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్ ఇండస్ట్రీ, రోడ్ల విస్తరణ, ఆర్ యుబి, గోడౌన్ల నిర్మాణం, సింగరేణి కాలరీస్ కంపెనీ కి సంబంధించి జేవీఆర్ ఓసిపి, కిష్టారం ఓసిపి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణ పనుల్లో వేగం పెంచి, జాయింట్ సర్వే లు పూర్తిచేసి ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల పూర్తితో రవాణా, సాగునీటి వ్యవస్థ బలపడి, జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తోందని, అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్డీవోలు జి. గణేష్, ఎల్. రాజేందర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, మైనింగ్ ఏడి సాయినాథ్, జాతీయ రహదారుల, రోడ్లుభవనాల, ఇర్రిగేషన్, మునిసిపల్, రైల్వే శాఖల అధికారులు, జిల్లాలోని తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు మువ్వా వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి వై ప్రభాకర్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు డిసెంబర్ 10,2023న జాతీయస్థాయిలో మెరిట్ విద్యార్థుల స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్ కు ఎంపికైన ఎస్కే సనా, ఎస్.మనో శ్రీ స్టాలిన, పి.ప్రవల్లిక,ఎస్.రేణుక, డి.తారాచంద్రిక, ఎస్.శైలజ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మువ్వా వెంకటేశ్వర్లు,నోడల్ అధికారి వై ప్రభాకర్ పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుతూ జాతీయస్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్కు ఎంపిక కావడం చాలా గొప్ప విషయమని కొనియాడుతూ ఉపాధ్యాయుల అంకిత భావం, కార్యదీక్షత, ఉత్తమ బోధన ఈ విజయానికి ప్రత్యేక కారణాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశము



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం నాగవరప్పాడు పాఠశాల యందు తల్లిదండ్రుల సమావేశం గ్రామసభ నిర్వహించి పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపికైనదని పాఠశాల యందు విద్యార్థులకు ప్రతి తరగతి గదిలో నాలుగు ట్యూబ్ లైట్లు,ఫ్యాన్లు మధ్యాహ్న భోజనమునకు ప్లేట్స్ వాటర్ సింక్,రెండు మరుగుదొడ్లు,బాత్రూమ్,విద్యార్థులు టాయిలెట్లు పెద్ద నిర్మాణము పాఠశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయుచున్నారు కావున ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు మన ప్రభుత్వ పాఠశాలకు రావాలని విద్యార్థి తల్లిదండ్రులనుపాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం సంగారావు కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీపీ చైర్మన్ ఎం నాగమణి గ్రామ పెద్దలు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సామాన్యులకు అందుబాటులో

# ధరణి పోర్టల్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు ఛిన్నాభిన్నం అయ్యాయని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత స్వయంగా తాను ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయిలో పర్యటించినప్పుడు ప్రతి గ్రామంలో రెండు వందల కుటుంబాలకు పైగా భూ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికి ధరణి పోర్టల్ ను పునర్ వ్యవస్థీకరించి భూ సంబంధిత వ్యవహారాలను అందుకు సంబంధించిన చట్టాలలో మార్పులు తేవాల్సిన అవసరం ఏర్పడిందని ఈ దిశగా ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టామని వెల్లడించారు. శుక్రవారం నాడు డా.బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండ రెడ్డి, ఎం.సునిల్ కుమార్, మధుసూదన్ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, ఈ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెవెన్యూ వ్యవస్థ (ధరణి) ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, ధరణి పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేయడానికి అయిదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ చేసిన సిఫారసులపై ఈరోజు జరిగిన సమావేశంలో సుదీర్ఘంగా చర్చించామని, ఈ కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించేకంటే ముందు అన్నీ జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూ సంబంధిత నిపుణులు, అధికారులతో చర్చించడంతో పాటు 18 రాష్ట్రాలలోని అర్ ఓ అర్ యాక్ట్ ను క్షుణ్ణంగా పరిశీలించింది. భూమి వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించిందని మంత్రిగారు వెల్లడించారు. లోపభూయిష్టమైన 2020 %=శీ=% చట్టాన్ని తద్వారా రూపొందించిన ధరణి పోర్టల్ ను బలోపేతం చేయడంతో పాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా అందరికీ సులువుగా అర్థమయ్యే రీతిలో ధరణి పోర్టల్ లో మార్పులు-చేర్పులు చేపట్టబోతున్నామని మంత్రిగారు వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్-బి లో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించడానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ సమస్యల పరిష్కారానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని సూచించారు.

## వికలాంగుడు సాయం రాముకి చేయూత



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** మండల పరిధి పెద్ద బండి గ్రామానికి చెందిన సోయం రాము పుట్టుకతో వికలాంగుడు శరీరంలో ఏ అవయవాలు పనిచేయక జీవచ్ఛవంలా మంచానికి పరిమితమై ఉంటున్నాడు ఇటీవలే తల్లిదండ్రులు కూడా మరణించడంతో సోదరి అతని బాగోగులు చూస్తుంది కాగా ఇటీవల గోవిందపురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానోత్సవానికి భద్రాచలం ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా వికలాంగుడు రాము పడుతున్న బాధలు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా అదే వేదిక మీద ఉన్న కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు పిలక వెంకటరమణ రెడ్డి వికలాంగుడు రాముకి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు ఆమె మేరకు శుక్రవారం వికలాంగుడు సోయం రాము స్వగ్రామం పెద్ద బండ్రేవు వెళ్లి నిరుపేద కుటుంబానికి 25కేజీ లు బియ్యం. బట్టలు కూరగాయలు నిత్యావసర వస్తువులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర దాతల నుండి సహాయం అందేలా అందేలా తన వంతు కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయనతోపాటు స్థానిక గ్రామస్తులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం




**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులతో శుక్రవారం ఆశ్రమ పాఠశాలలో సామూహిక విద్యాభ్యాసం చేయించారు ఈ సందర్భంగా విద్యార్థులతో అక్షరాలు వ్రాయించారు అనంతరం ఆశ్రమ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కే లక్ష్మణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తుందని దీంతోపాటు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ దుస్తులు ఉచిత భోజనం దుప్పట్లు బెడ్స్ తో పాటు అనేక రకాల సౌకర్యాలను కల్పిస్తుందని ప్రైవేటు మోజులో పడి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో చేర్పించి డబ్బుని వృధా చేసుకోవద్దని కుటుంబాలు అప్పులు పాలు కావద్దని అన్నారు విద్యార్థులు నిర్భయంగా స్వేచ్ఛగా సదువుని కొనసాగించాలని తెలియని విషయాలు ఉంటే గురువులను అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారం సర్వేశ్వరరావు దొర, ఉపాధ్యాయులు, లక్ష్మయ్య, బట్ట ప్రసాద్, ఆంజనేయులు, కళ్యాణి, అనసూయ, లక్ష్మతి, సి ఆర్ టి లు ప్రసాద్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాపిడ్ ఫీవర్ సర్వే





**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** దుమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాలలో శుక్రవారం ర్యాపిడ్ ఫీవర్ సర్వే , ఫ్రైడే డ్రైడే కార్యక్రమా లను దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి పర్యవేక్షించారు ఈ సందర్భంగా వర్షా కాలంలో వచ్చే వ్యాధుల(సీజనల్ వ్యాధుల)పై గ్రామాలలో ప్రజలకి అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వివరించారు జ్వరాలు వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న ఆశ కార్యకర్త ని కానీ ఆరోగ్యకార్యకర్తల వద్దగాని రక్త పరీక్ష చేయించుకోవాలని తగ్గకపోతే దుమ్ముగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి మెరుగైన వైద్యం చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బుద్ధారం తండాలో 13 లీటర్ల గుడుంబా పట్టివేత

- **200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసిన పోలీసులు...**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** శుక్రవారం గార్ల మండలంలోని బుద్ధారం తండా గ్రామంలో 13 లీటర్ల గుడుంబా పట్టుకుని 200 లీటర్ల పానకం ధ్వంసం చేశారు పోలీసుల కథనం ప్రకారం గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు అదే గ్రామానికి చెందిన వాంకుడోత్ భారతి మరియు వాంకుడోత్ తార తమ ఇంటి నందు ప్రభుత్వ నిషేధం లో ఉన్నటువంటి నాటు సారాయి, మరియు గుడుంబా బెల్లం పానకం కలిగి ఉండటంతో సిబ్బందితో కలిసి రైడ్ చేసి ఇద్దరి వద్దనుండి సుమారు 13 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని అలాగే 200 లీటర్ల బెల్లం పానకమును అక్కడే పారబోయడం జరిగిందని నిందితురాళ్ళు ఇద్దరిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు...

# పత్తిపాకలో అగ్ని ప్రమాదం

- **సర్వం కోల్పోయిన ఉయిక బాలయ్య కుటుంబం**



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** మండల పరిధి మారుమూల గ్రామమైన పత్తిపాకలో శుక్రవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో ఉయిక బాలయ్య అనే ఆదివాసి గిరిజనుడు కి చెందిన గడ్డిల్లు పూర్తిగా దగ్ధమైంది బాలయ్య ఇంటి సమీపంలో చర్చి నిర్మాణ పనులు చేపట్టగా ఈ చర్చి నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులకు భోజనాలు తయారు చేసే పనిలో భాగంగా బాలయ్య ఇంటి వద్ద కట్టెల పొయ్యి మీద వంటలు వండుతున్న క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర స్థాయిలో గాలి దుమ్ము వచ్చింది దీంతో కట్టెల పొయ్యిలో నిప్పురవ్వల కాస్త గాలికి ఎగిరి బాలయ్య ఇంటి మీద పడ్డాయి క్షణాల్లోనే మంటలు ఇంటిని చుట్టుముట్టడంతో ఇంట్లో నుండి వస్తువులను బయటకు తీసుకొచ్చే పరిస్థితి లేక కుటుంబీకులు మాత్రం బయటకు పరుగులు తీశారు ఈ మంటలు చుట్టుపక్కల ఇళ్లకు వ్యాపించకుండా గ్రామస్తులు అప్రమత్తమై చుట్టుపక్కల ఇళ్లను నీళ్లతో తడపడంతో పాటు బాలయ్య ఇంటికి అతి సమీపంలో ఉన్న ఇళ్లను తాటి ఆకులను గడ్డిని తొలగించి మంటలను వ్యాప్తి చెందకుండా జాగ్రత్త పడ్డారు అగ్ని ప్రమాద సంఘటన గురించి భద్రాచలం అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా అగ్నిమాపక వాహనం వస్తుండగా మార్గ మధ్యలో చెట్టు రోడ్డుకి అడ్డుగా పడడంతో ఆ అగ్నిమాపక వాహనం కూడా అక్కడే నిలిచిపోయింది ఈ విషయాన్ని ఫోటో వీడియోలు తీసి అగ్నిమాపక సిబ్బంది ప్రతిపాక గ్రామస్తులకు వాట్సప్ ద్వారా తెలిపారు దీంతో గ్రామస్తులు అగ్నిమాపక వాహనం కోసం ఎదురు చూడకుండా అప్రమత్తమై మంటలు ఇతర ఇళ్లకు వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకున్నారు ఈ అగ్ని ప్రమాదంలో కట్టుబట్టలతో బాలయ్య కుటుంబ సభ్యులు బయటపడగా సర్వం కాలి బూడిదయ్యాయి కట్టు బట్టలు తినడానికి దాచుకున్న బియ్యం పట్టేదారు పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులు బ్యాంకు పాస్ పుస్తకాలు లక్ష రూపాయలు విలువ చేసే ఒక బంగారు గొలుసు రెండు జతల చెవి దుద్దులు మూడు జతల పట్టీలు 30 వేల రూపాయల నగదు ఈ అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతి అయ్యాయి సుమారుగా రెండు లక్షల 50 వేల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు . ఈ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి న బాలయ్య కుటుంబం నిరస్రాయులుగా మిగిలేరు సర్వం కోల్పోయిన బాలయ్య కుటుంబాన్ని దాతలు ముందుకొచ్చి చేయూతనందించి ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# టీయూడబ్ల్యూయుజె (ఐజేయూ) రాష్ట్ర మహాసభల లోగోను ఆవిష్కరించిన రాష్ట్ర నాయకులు..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఈనెల 19 20 తేదీల్లో ఖమ్మం నగరంలో అట్టహాసంగా జరగనున్న టి యు డబ్ల్యు జె ఐ జేయు రాష్ట్ర తృతీయ మహాసభల సందర్భంగా లోగోను ఆ సంఘం రాష్ట్ర నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నగునూరి శేఖర్, విరాహతలి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే .రామనారాయణ, , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నేషనల్ కమిటీ సభ్యులు అమరవాది రవీంద్ర శేషు, స్టేట్ కమిటీ సభ్యులు మా టేటి వేణుగోపాల్, సామినేని మురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకటరావు, ఎస్ డి ఖదీర్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, జిల్లా నాయకులు నల్లజాల వెంకటరావు ,నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్, జిల్లా నాయకులు నామ పురుషోత్తం ,శివానంద, జనార్ధన చారి, ఏలూరి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

**మహాసభ ఏర్పాట్లను పరిశీలించిన టీయూడబ్ల్యూజే నేతలు**



ఈ నెల 19, 20 తేదీలలో రెండు రోజుల పాటు ఖమ్మం పట్టణంలోని ఉషా హరి కన్వెన్షన్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) తృతీయ మహాసభ ఏర్పాట్లను సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగునూరి శేఖర్, కె.విరాహత్ అలీలు శుక్రవారం నాడు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సభా వేదికను, భోజన ఏర్పాట్లను, వసతి సౌకర్యాన్ని వారు పరిశీలించారు. మహాసభ ఏర్పాట్ల కోసం నియామకమైన ఆయా కమిటీలతో వారు సమావేశమై సమీక్షా జరిపారు. అనంతరం యూనియన్ స్టిక్కర్లను ఆవిష్కరించి, మీడియా సమావేశాన్ని నిర్వహించి మహాసభ నిర్వహణ గురించి వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు



వెంకటేశ్వర్ రావు, నాయకులు రవీంద్ర శేషు, వేణు గోపాల్ రావు, నర్వనేని వెంకట్రావ్, ఎన్.వెంకట్ రావు, పాపారావు, మురహరి, ఆవుల శ్రీనివాస్, సైదులు, ఖదీర్ తదితరులు హాజరయ్యారు.

# ఫిట్ నెస్ లేని స్కూలు బస్సులపై ఆర్టీఓ కొరడా...

- బోనకల్ మండలంలో రెండు స్కూల్ బస్సులు సీజ్..
- స్కూల్ బస్ లను తప్పనిసరిగా కండిషన్‌లో ఉంచాలి..
- వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ విస్తృత తనిఖీలు..




**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** జిల్లాలో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన్నం దున స్కూల్ యాజమాన్యాలు పిల్లలను రవాణా చేసే బస్సులను తప్పనిసరిగా కండిషన్‌లో ఉంచుకోవాలని వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి.వరప్రసాద్ సూచిం చారు. శుక్రవారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలో ఆయన స్కూళ్ళు, కాలేజీల బస్సులను తనిఖీలు చేపట్టారు. పాఠశాలలు ప్రారంభం కావడంతో విద్యార్థులను రవాణా చేసే స్కూల్ బస్సు లపై ఫోకస్ పెట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించని స్కూలు బస్సులపై వేటు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫిట్నెస్, టాక్స్ లేకుండా నిబంధనలను పాటించని రెండు స్కూల్ బస్సులను సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్, ఫయర్ సేఫ్టీ కిట్, ఫస్ట ఎయిడ్ కిట్ అన్ని తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా బస్సులను విచ్చలవిడిగా తిప్పితే చట్టపరంగా చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానాలు విధించడం జరుగుతుందని వెల్లడించారు. స్కూల్స్, కళాశాలల యాజమాన్యాలకు ఆయన క్షుణ్ణంగా అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

# నేడు ఐఎంఏ హాలులో రిజర్వేషన్లపై సదస్సు

**ఖమ్మం, కెరటం న్యూస్:** రిజర్వేషన్ల చరిత్ర , నేపథ్యం, అమలు, నేడు రిజర్వేషన్లు ఎదుర్కొ ంటున్న సమస్యలు, సవాళ్లు తదితర అంశా లపై ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాలులో శనివారం 15వ తేదీన ఉదయం 10 గంటలకు సదస్సు ఏర్పాటు చేసినట్లు వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ,గౌరవ అధ్యక్షురాలు షేక్.నాజిమ తెలిపారు. శు క్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ వారు సందర్భంగా మాట్లాడుతూ పైన పేర్కొన్న అంశాలతో పాటు స్థానిక సంస్థల లో బీసీల సముచిత రిజర్వేషన్లు , ముస్లిం



మైనార్టీల రిజర్వేషన్లు , మహిళా రిజర్వేషన్ల విషయంలో బలహీన వర్గాల రిజర్వేషన్ల పై చర్చలు ఉంటాయ న్నారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ అలీ, సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్, ప్రొఫెసర్ వై.ప్రభంజన్ యాదవ్, రాడియన్స్ అసిస్టెం ట్ ఎడిటర్ ఆయేషా సుల్తానా, నంగారా భేరి వ్యవస్థాపక సభ్యులు జై సింగ్ రాథోడ్, నంగారా భేరి గౌరవ సలహాదారులు బిపి. మండల్, చిట్యా ల ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురా లు చిట్యాల శ్వేత, సామా జిక ఉద్యమకారి ణి మారోజు సృజన, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, సీని యర్ అడ్వకేట్ మాంద్ర మల్లయ్య, సామాజి క విశ్లేషకులు జనార్ధన్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు మారోజు సోమన్న లు సదస్సులో పాల్గొంటున్నారని ప్రకటించారు . సదస్సుకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.కరపత్రాల ఆవిష్కరణ కార్యక్ర మంలో వీర నారీ మణుల ఆశయ సాధన సమితి నాయకులు జయ, స్పందన, జ్యోతి, యాక లక్ష్మి, లలిత బాయి, నాగమణి, నీలా వేణి, జాన్ బీ , పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల ఇఫ్టు ఏరియా అధ్యక్షులుగా గడ్డంరమేష్-కార్యదర్శిగా శాంతయ్య

- 23 మందితో గుండాల ఏరియా కమిటీ ఎన్నిక




**గుండాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** భారత కార్మిక సంఘాల సమైఖ్య- ఇఫ్టు 2వ, మహాసభలో 23, మందితో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఇఫ్టు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి తెలిపారు. ఏరియా అధ్యక్షులుగా గడ్డం రమేష్ ఉపాధ్యక్షులుగా, మొక్క నరి,ప్రధాన కార్యదర్శిగా కొమరం శాంతయ్య సహాయ కార్యదర్శిగా, కల్తీ ఆదినారాయణ, కోశాధికారిగా ఎస్.కె పాషా, ఐదుగురిని, ఆఫీస్ బేర ర్లుగా,18 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారన్నారు. ఈ కమిటీ గుండాల ఏరియా పరిధిలో ఉన్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, కృషి చేస్తుందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, కార్మికులను కడుబానిసలుగా చేసే సమ్మె హక్కు లేకుండా 8 గంటల పని దినం లేకుండా, వాటి స్థానంలో,నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దని విజ్ఞప్తిచేశారు. గత పది సంవత్సరాల కాలంలో, నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కార్మికులకు ఒక్క నయా పైసా కూడా జీతాలు పెంచలేదని దీని మూలాన కార్మికులు, కుటుంబాలను, పోషించుకోలేకపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయకుండా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కార్మిక చట్టాలు అమలు చేసి, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా కేటగిరి వారిగా జీతాలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానం వేతనం ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాసభకు సహకరించిన అందరికీ పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.

## నా స్థలం నాకు ఇప్పించండి జెసికు నాగమణి వినతి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఇందిరమ్మ పథకం కింద 2009లో తనకు కేటాయించిన 75 గజాల స్థలం(ప్లాట్ నెంబర్ ఎ బి 253)ను కొందరు కబ్జా చేశారని, తనకు తన స్థలం ఇప్పించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కు బాధితురాలు తాడోజు నాగమణి వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం నగరం కు అతి సమీపం లోని కోయ చెలుక రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్ 192 పరిధిలో వచ్చే పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీ లో ఇందిరమ్మ పథకం కింద 75 చదరపు గజాల స్థలాన్ని మంజూరు చేశారని వినతి పత్రంలో నాగమణి వివరించారు. ఆర్థిక కారణాల దృష్ట్యా ఆ స్థలంలో బేస్మెంట్ వరకు నిర్మాణం చేసుకోగా తమకు తెలియకుండా ప్రియాంక అనే ఆమే అక్కడ ఇల్లు కూడా నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. పువ్వాడ ఉదయ్ నగర్ సర్పంచ్ సోదరుడు కాంపా టి రాంబాబు తన రాజకీయ పలుకుబడితో పంచాయతీ కార్యదర్శిని కూడా ప్రలోభ పెట్టి , తన కూతురు ప్రియాంక పేరును పంచాయతీ రికార్డులలో ఎక్కించడమే కాకుండా కరెంట్ మీటర్ సైతం ఆమె పేరు మీద తీసుకున్నారని ఆరోపించారు. ఇప్పటికి కూడా తాసిల్దార్ కార్యాలయంలో ఈ ప్లాట్ నెంబర్ ఎ-253, తాడోజు నాగమణి అనగా తన పేరు మీదే ఉందని స్పష్టం చేశారు. ఈ విషయమే అనేక దఫాలుగా అనేక మంది అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం కనిపించలేదని వినతిపత్రంలో నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కబ్జాకు గురైన తన స్థలాన్ని తనకు తిరిగి ఇప్పించాలని, తనకు తగిన న్యాయం చేయాలని జెసి మధుసూదన్ నాయక్ విన్నవించారు. బాధితురాలు తాడోజు నాగమణి వెంట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణారావు, కో-చైర్మన్ బాణోతు బద్రు నాయక్, వీరనారీమ ణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , రవీందర్ నాయక్ , జయ, లలిత బాయి తదితరులున్నారు.

## కాంగ్రెస్ నేత కేవీపీకి జిల్లా నేతల ఘన స్వాగతం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆంతరంగిక మిత్రుడు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావుకు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నేతలు ఖమ్మం జిల్లా సరిహద్దులో ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి శ్రీ సీతారాముల దర్శనం నిమిత్తం భద్రాచలం వెళు తున్న ఆయనను మార్గం మధ్యలో కోదాడ క్రాస్ రోడ్డు వద్ద కలుసుకుని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డెబోయిన నర్సింహా రావు, హైదరాబాద్ సిటీ సీనియర్ కాంగ్రెస్ నేత శ్రీరాముల యాదగిరి, కార్పోరేటర్ కొప్పెర ఉపేందర్, మాజీ కౌన్సిలర్ తాళ్లూరి హనుమంతరావు, జగదీష్, బొల్లిశెట్టి నాగేశ్వర్ రావు, బెదదం సత్యనారాయణ, దొడ్డా అశోక్, నల్లపు శ్రీను, నాగిశెట్టి కృష్ణ, తాళ్లూరి రాజేష్ పాల్గొన్నారు.